# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 447 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.24.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో పార్టీ కోర్ కమిటీ సభ్యుల భేటీ



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. గాంధీభవన్‌లో జరిగే పీఏసీ, అడ్వైజరీ కమిటీలో చర్చించాల్సిన అంశాలపై సమాలోచనలు చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు, యూరియా కొరత, పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించే అవకాశముంది.

## పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపిన స్పీకర్ కార్యాలయం



**హైదరా బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

పార్టీ ఫిరాయించారన్న బీఆర్ఎస్ ఫిర్యాదుపై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేలకు స్పీకర్ ఆదేశం సుప్రీంకోర్టు తీర్పు మేరకు విచారణ చేపట్టనున్న స్పీకర్.

## ఆగస్టు 29 నుంచి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ



**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు జపాన్, చైనా దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఆగస్టు 29-30 తేదీల్లో జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో మోదీ పాల్గొంటారు. ఆ తర్వాత ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలో పర్యటిస్తారు.

## కాకినాడ జిల్లా పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన



**కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 23**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్న సీఎం. సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ. మధ్యాహ్నం కాకినాడ జిల్లా పార్టీ కేడర్ తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి.

# "ప్రాణాలు తీసే కిల్లర్ ప్లేట్స్

## పేపర్ ప్లేట్లలో దాగిన విషమూలికలు"

### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు







**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్, ఆగస్టు 22:**

మన రోజువారీ జీవితంలో సౌలభ్యం కోసం వాడే పేపర్ ప్లేట్లు - అసలు మన ఆరోగ్యానికే మరణపు వలగా మారుతున్నాయని నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఇవి కాగితంతో తయారైనట్టే కనిపిస్తాయి. కానీ నీటికి తడవకుండా, నూనె జారకుండా ఉండేలా వీటిపై ప్లాస్టిక్ లేదా రసాయన పూతలు వేస్తారు. ఆ పూతల్లోనే క్యాన్సర్ సహా అనేక వ్యాధుల విత్తనాలు దాగి ఉన్నాయని వైద్య నిపుణులు స్పష్టంచేశారు.

పేపర్ ప్లేట్ల వల్ల కలిగే ప్రమాదాలు:

బిస్ఫినాల్-ఏ (BPA): హార్మోన్ల అసమతుల్యతకు కారణమై, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

PFAS (ఎప్పటికీ ఉండే రసాయనాలు): శరీరంలో, పర్యావరణంలో శాశ్వతంగా నిలిచి, క్యాన్సర్, థైరాయిడ్ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు కలిగిస్తాయి.

రంగులు (Dyes): రంగురంగుల పేపర్ ప్లేట్లలో వాడే రసాయనాలు ఆహారంలో కలిసిపోయి విషప్రభావం చూపుతాయి.

ముఖ్యంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఈ ప్లేట్ల వల్ల అత్యధిక ముప్పుకు గురవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వేడి ఆహారం పేపర్ ప్లేట్లలో వడ్డించకండి.

రంగులేని, పూతలేని ప్లేట్లను మాత్రమే ఎంచుకోండి.

స్టీల్, పింగాణీ, గ్లాస్ ప్లేట్లు వాడటానికి అలవాటు చేసుకోవాలి.

మోదుగు ఆకులు, అరటి ఆకులు వంటి సహజ పద్ధతులను మళ్లీ ప్రోత్సహించాలి.

తప్పనిసరి అయితే "ఫుడ్ గ్రేడ్" సర్టిఫైడ్ ఉత్పత్తులనే వాడాలి.

మైక్రోవేవ్‌లో పేపర్ ప్లేట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకండి.

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ సూచన

పేపర్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే ఆరోగ్యపరమైన ముప్పులను యావత్ సమాజం, చదువుకున్న మేధావులు గమనించాలని ఆయన సూచించారు. "సౌకర్యం కోసం తీసుకున్న ఒక ప్లేట్ ప్రాణాన్ని పణంగా పెడితే?" అనే ప్రశ్నను ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

ప్రభుత్వాలు తక్షణమే చొరవ తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు:

ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించే కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలి.

మోదుగు ఆకులు, అరటి ఆకులు వంటి సహజ వనరులను వినియోగించి సహజ ప్లేట్లు, వంట సామగ్రి తయారీకి ప్రోత్సాహం ఇవ్వాలి.

టెంట్ హౌసుల్లో రీయూజబుల్ ప్లేట్ల వినియోగం తప్పనిసరి చేయాలి.

గృహిణులు, మహిళా సంఘాలు ఆకులు, సహజ వనరులతో ఉపయోగపడే వంట సామగ్రిని తయారు చేసే స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

అందరూ మేల్కోవాలి పేపర్ ప్లేట్స్ వాడకం తగ్గాలి:

పేపర్ ప్లేట్ల వెనుక దాగి ఉన్న ఈ కిల్లర్ సత్యంను గుర్తించి, సమాజం సహజమైన, సురక్షితమైన, పునర్వినియోగ మార్గాలను అవలంబించాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటే ప్రాణాన్ని కాపాడుకోవడమే.

# 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

## సీఎం రేవంత్‌రెడ్డిపై 89 కేసులు

## స్టాలిన్‌పై 47. చంద్రబాబుపై 19

### ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా వెల్లడించిన ఏడీఆర్

### దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 12 మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించారు.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 23 దీనికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. తనపై 89 కేసులున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ తనపై 47 కేసులున్నాయని తెలపగా, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనపై 19 కేసులున్నాయని ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనపై 13 కేసులున్నాయని తెలపగా, తనపై 5 కేసులున్నాయని జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ ప్రకటించారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీసపై 4, హిమాచల్ ప్రదేశ్ సుఖ్వీందర్ సింగ్‌పై 4, కేరళ సీఎం పినరాయి విజయన్‌పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ఒక క్రిమినల్ కేసు ఉ



న్నట్లు ప్రకటించారు. కనీసం 10 మంది సీఎంలు తమపై హత్యాయత్నం, కిడ్నాపింగ్, లంచాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం ఐదేళ్ల శిక్షపడే కేసుల్లో అరెస్టై 30 రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజు ప్రధానినైనా, ముఖ్యమంత్రినైనా, మంత్రులనైనా పదవుల్లోంచి తొలగించే బిల్లును కేంద్రం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ కేసుల వివరాలు బయటకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సందర్భంగా ఆయా ముఖ్యమంత్రులు ప్రకటించిన అఫిడవిట్‌ల ఆధారంగా ఏడీఆర్ ఈ వివరాలు సేకరించింది.









## స్థానిక సంస్థల ఎన్నికల పట్ల కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న నేపథ్యంలో, పార్టీ పరంగా 42% రిజర్వేషన్ అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ...

# వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం మేయర్ సీటు ఎస్సీలకు కేటాయించాలి,

**ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానం రిజర్వేషన్ ఎస్సీ చేయాలి,**
**మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దా మల్ల సత్యనారాయణ**
**ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు,**







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం టౌన్/ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది, కానీ ఇంతవరకు ఎస్సీలకు రిజర్వేషన్ మేయర్ కి కాలేదు, మేయర్ ఈసారి వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఎస్సి సామాజికవర్గానికి కి కేటాయించాలని మాల మహానాడు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ కమిషనర్ ని కోరడం జరిగింది,, దానికి కమీషనర్ స్పందిస్తూ ఎన్నికల కమిషన్ వారికి విన్నవిస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ స్థానిక సరిత క్లినిక్ గుట్టమీద నీటి సమస్య ఉన్నందువలన దానిపై కమీషనర్ కి సరిత క్లినిక్ గుట్టమీద సుమారు 150 కుటుంబాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వారు పనికి పోతేనే ఇల్లు గడుస్తుంది రెండు గంటలు నీళ్లకోసమే సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది, కాబట్టి దీనిపై ఆలోచించి వెంటనే వారికి ఇంటింటికీ , మిషన్ భగీరథ టాప్ కనెక్షన్ ను ఇచ్చి నిరుపేద కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని దీనిపై కమీషనర్ వెంటనే స్పందించి త్వరలో గుట్టమీద ఇంటింటికి టాప్ కనెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేస్తానని వారు చెప్పడం జరిగింది, సరిత క్లినిక్ గుట్టపై మిషన్ భగీరథ నీటిని కనెక్షన్లు ఆ 150 కుటుంబాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇంచార్జ్ దా మల్లసత్యం, ఖమ్మంజిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, మరియు మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను ,పాల్గొని వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది,

# కాంట్రిబ్యూషన్ పెన్షన్స్ స్కీమ్ సిపిఎస్. రద్దు చేయాలి తపస్

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈరోజు తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మక్తల్ మండల తహసిల్దార్ సతీష్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కొనసాగుతున్న సిపిఎస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఆగస్టు 23, 2014వ రోజు తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 28 తీసుకొచ్చి అదేవిధానాన్ని అమలుపరుస్తుంది. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి 20 నెలలైనా కూడా కాలయాపన చేస్తుండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా నష్టం జరుగుతుందని, ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని, కావున వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




జిల్లా నాయకులు నాగార్జున, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, మండల సమన్వయకర్తలు వెంకట రాములు, నర్సింలు మండల సహాయ కార్యదర్శులు రాజాంజనేయులు,రాము గౌడ్, తపస్ సభ్యులు ఆంజనేయులు, రాజగోపాల్, లక్ష్మణ్ వెంకటయ్య, శ్రీనివాసులు, గోపాల్ ,రాము,నరసింహ, క్లస్టర్ ఇంచార్జ్ జగదీష్, రామాంజనేయులు, అనిల్ రెడ్డి ,శివరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## డి.ఆనంద్ ఏఐయుకేఎస్. జిల్లా నాయకులు

నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో లక్ష్మణ్ అధ్యక్షతన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభల ఆగస్టు 25 26 తేదీలలో జరిగే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా.ముఖ్య వక్తలుగా ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు డి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో రైతంగం సంక్షోభంలో ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మరింత రైతుల పరిస్థితి దిగజారిపోతున్నాయని అన్నారు. రైతులు పంటలు వేసుకుని రెండు నెలలు కావస్తున్న సకాలంలో ఎరువులు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు కేంద్ర మంత్రులు రాష్ట్రం




పైన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన వేసి చేతులు దులుపుకోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే రైతంగానికి అవసరమైనటువంటి యూరియాను వెంటనే రైతులకు సరఫరా చేయాలని అన్నారు అకాల వర్షం వల నష్టపోయిన పంటలకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఎంఎస్ స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలని వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లిఈ మహాసభలను రైతులు రైతు కూలీలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మహాదేవ్ తాయప్ప శరణప్ప బాలు హనుమంతు తాయప్ప కిరేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖలో సమస్యలు పరిష్కరించండిగిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి వినతి పత్రం అందించిన విద్యార్థి సంఘాల నేతలు

**తండాల గుడాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి అజ్మీరా వెంకట్ నాయక్ భానోత్ భాస్కర్ నాయక్**



హనుమకొండ ఆగస్టు 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హన్మకొండ :గిరిజన తండాలు గుడాలకు ప్రత్యేక నిధులు కేటాయించి లని గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించి వారి యొక్క విద్యాభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు వర్షాకాలం సీజన్లో దోమతెరలు దుప్పట్లు అందించాలని అదేవిధంగా ఐ టి డి ఏ ఇంజనీరింగ్ శాఖలో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాలపై దృష్టి సారించాలని గ్రీన్ ఆ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది...

# మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ మన చౌదరి...





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారుచేయడాన్ని చూసి పర్యావరణాన్ని కాపాడుతున్నారని విద్యార్థులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అభినందించారు. శనివారం కూకట్పల్లి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ మొత్తం విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ని అడగగా ఇంటర్ 1200 డిగ్రీ 1800 మంది విద్యార్థులు ఉన్నారని మున్సిపల్ సమాధానం ఇచ్చారు. కాలేజీ బ్లాకులను నీటిని తిరిగి కలెక్టర్ పరిశీలించారు. వాటిలో కొన్ని పాత బ్లాకులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న వాటిని కొత్త భవనాలను నిర్మించాలని సూచించారు. పక్కనే నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి తరగతి గదులు ల్యాబ్లు సరిపోతున్నాయా అని ఆరా తీశారు. కాలేజీలో కొన్ని బ్లాక్లలో ఎలక్ట్రిక్ సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ తెలుపగా విద్యుత్ శాఖ వారిని సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కాలేజీ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి కూకట్పల్లి తాసిల్దార్ స్వామి విద్యార్థులు పాల్గొన్నారు....

# శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఏలాంటి అసౌర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడూతూ గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు పరిసరాలలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. విగ్రహాల వాహనాలు వెళ్లేందుకు రహదారిని పరిశీలించి, వెంటనేరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అర్ అండ్ బి, పోలీసు, విద్యుతు శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. రాత్రిపూట కూడా నిమజ్జనం జరుగుతుంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు అందుకు అవసరమయ్యేలా మసకగా ఉండకుండా వెలుగు ఉండేలా స్తంబాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులకు సరిపడా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 3 క్రేన్లు పెట్టడం జరిగిందని మున్సిపల్ కవీషనర్ తెలుపగా, ఈ సారి 4 క్రేన్లు పెట్టమని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండా బారిగేడింగ్ నిర్మించాలని సూచించారు. క్రేన్ పెట్టడానికి స్పాట్లను ఏర్పాటు చేయాలని, క్రేన్ ల దగ్గర డ్రైవరు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా అధికారులందరు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమీషన్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి, ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, విద్యుత్తు, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ నూతన సెక్రటరీగా లావుడియా జయపాల్....




**భూపాలపల్లి జిల్లా 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నూతన సెక్రటరీగా జెడ్పిహెచ్ఎస్ రంగయ్యపల్లి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ జయపాల్ ఎంపికయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ కలిసి సమిష్టిగా ఎల్ జైపాల్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారని ఈ ఎంపిక ప్రశాంత వాతావరణంలో జరిగిందని తెలిపారు నూతనంగా ఎంపికైన ఎస్జీఎఫ్ సెక్రటరీ లావుడియ జైపాల్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్జీఎఫ్ క్రీడల క్యాలెండర్ను సోమవారం విడుదల చేస్తామని రాష్ట్ర ఎస్జీఎఫ్ ఆదేశాల మేరకు జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ జరిపిస్తామని దీనికి జిల్లాలో పనిచేస్తున్నటువంటి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు నూతనంగా ఎన్నికైన ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లావుడియా జైపాల్ కు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు....

# 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.322 కోట్లు విడుదల

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 23 మొదటి విడతగా పురపాలక, నగరపాలక, నగర పంచాయితీలకు నిధులు రాష్ట్రంలో పది లక్షల్లోపు జనాభాగల పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు ప్రభుత్వం రూ.322.48 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు శుక్రవారం విడుదల చేసింది. 2025-26 సంవత్సరానికి మొదటి విడతగా బేసిక్ గ్రాంట్ కింద రూ. 128.99 కోట్లు, టైడ్ గ్రాంట్ గా మరో 193.49 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

MA&UD Department – 15th Finance Commission Grants to Urban Local Bodies (ULBs) – Release of Rs.3,22,48,40,000/- from the BE provision 2025-26 for the purpose of 1st instalment of 15th FC Grants to Urban Local Bodies for Non-Million Plus Cities of Andhra Pradesh State for FY 2024-25 - Administrative Sanction – Accorded.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT

G.O.RT.No. 857 Dated: 22-08-2025

Read:

G.O.Rt.No.2327, Finance (PMU-CASPS.FC) Department, dated 21.08.2025.

ORDER:

In the reference read above, the Government in Finance (PMU-CASPS.FC) Department have issued Budget Release Order for an amount of Rs.3,22,48,40,000/- (Rupees Three Hundred Twenty Two Crore Forty Eight Lakh Forty Thousand only) from the BE provision 2025-26 for the purpose of 1st instalment of 15th FC Grants to Urban Local Bodies for Non-Million Plus Cities (Basic Untied Grant of Rs.12899.35 Lakhs & Tied Grant of Rs.19349.05 Lakhs) of Andhra Pradesh State for FY 2024-25 as per the recommendations of the 15th FC under the following Head of Account:

(Rs. In Lakhs)

| Sl No. | Head of Account | Charged/ Voted | Provision in BE 2025-26 | Additional Amounts Sanctioned | Amount re-appropriated | Total Provision in BE 2025-26 | Amount Already Authorised | Amount Authorised Now | Balance Amount Available |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Scheme Name : Finance Commission Grants<br>Procedure of Drawal of Funds : Transfer to Bank Ac related to Finance Commission Grants<br>Drawing Officer : Concerned DDO<br>Remarks: In pursuance of the issued in references read above, Municipal Administration and Urban Development Secretariat is here issued a Budget Release Order for an amount of Rs.32248.40/- (Rupees Three Hundred Twenty Two Crore Forty Eight Lakh Forty Thousand only) from the | | | | | | | | | |
| 1 | 22178019204053 10312 | V | 45,054.03 | 0.00 | 0.00 | 45,054.03 | 677.97 | 32,248.40 | 12,127.66 |
| | TOTAL | | 45,054.03 | 0.00 | 0.00 | 45,054.03 | 677.97 | 32,248.40 | 12,127.66 |

# పలమనేరు నియోజకవర్గం చేరుకున్న హంద్రీనీవా జలాలు సి సి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

రాత్రి 8 గంటల ప్రాంతంలో పెద్దపంజాణి మండలం అప్పిని పల్లి వద్దకు చేరుకున్నది ఈ ఉదయం బైరెడ్డిపల్లి మండలం తీర్థం చేరుకున్నది గతంలో హంద్రీనీవా కాలువ గుంతలుతో ఉండడంతో నీరు ప్రవహించే దానికి ఆలస్యం అవుతుండేది ఇప్పుడు హంద్రీనీవా కాలువ సిమెంట్ ప్లాస్టింగ్ చేయడంతో గంటకు రెండు కిలోమీటరులు ప్రవహిస్తున్నది ..నీరు కుప్పం కు వెళ్తున్నది ఈనెల 30న కుప్పంలో సీఎం చంద్రబాబు హంద్రీనీవాక నీళ్లకు పూజలు చేయనున్నారు.




# 10 సంవత్సరాల రికార్డ్ ఆధారంగా కేసు నమోదు చేయాలి ఎస్పీ ఎస్ పి పంకజ్




**సంగారెడ్డి, నివాస్ న్యూస్ ఆగస్టు 23**

జిల్లాలో స్థిరాస్తి సంబంధిత నేరాలను అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులు గ్యాంగ్ కేసుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గత 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు క్రిమినల్ కేసుల్లో కలసి పాలుపంచుకున్నట్లయితే, వారిపై గ్యాంగ్ క్రైమ్ నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ చర్యల ద్వారా సమాజంలో నేరాలకు అలవాటు పడే వ్యక్తులను తొలగించడం, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. కొత్త చట్టం ప్రకారం గ్యాంగ్ కేసులు బెయిల్ లేని నేరాలుగా పరిగణించబడతాయని, దోషిగా తేలితే ఏడేళ్ల వరకు కఠిన శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వి ఆర్ ఓ.



**విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 23**

వేపాడ మండలం సింగరాయ వి ఆర్ ఓ గా పని చేస్తున్న కే.సత్యవతి ఏసీబీ వలలో చిక్కింది. విజయనగరం డి ఎస్ పి. రమ్య అందించిన వివరాల ప్రకారం, రెవెన్యూ భూములకు ఓ రైతు మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకోగా వి ఆర్ ఓ రూ. 1.70 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో గురువారం సాయంత్రం రైతు వేపాడ కల్లాల వద్ద రూ. ఒక్క లక్ష వి ఆర్ ఓ.కి ఇస్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు.


# నేడు కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ కీలక భేటీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

సాయంత్రం గాంధీభవన్లో కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్తో పాటు మంత్రులు హాజరు కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42% రిజర్వేషన్లు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఓట్ చోరీ ఉద్యమం, పార్టీ సంస్థాగత నిర్మాణం,యూరియా కొరతపై ప్రతిపక్ష విమర్శలు వంటి 7 కీలక అంశాలపై చర్చ...

# ట్రంప్ మరో కీలక నిర్ణయం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్లో అమెరికా నూతన రాయబారిగా సెర్గియో గోర్ ను ప్రకటించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్లకు సంబంధించి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం కీలకంగా మారింది. ప్రస్తుతం సెర్గియో గోర్ వైట్హౌస్లో పర్సనల్ డైరెక్టర్గా ఉన్నారు.

# ఆదాయపు పన్ను చట్టం-2025ను ఆమోదించిన రాష్ట్రపతి

## వచ్చే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి




**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

దిల్లీ ఆదాయపు పన్ను చట్టం-2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఆదాయపు పన్ను చట్టం-1961ని ఇది భర్తీ చేయనుంది. ఆదాయపు పన్ను చట్టం-2025 వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే, 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఇది పన్ను చట్టాలను మరింత సులభతరం చేయనుంది. 'ఆదాయపు పన్ను చట్టం-2025 రాష్ట్రపతి ఆమోదం పొందింది. సరళమైన, పారదర్శకమైన, అనుకూలమైన ప్రత్యక్ష పన్ను విధానాన్ని ఇది తీసుకురానుంది' అని ఆదాయపు పన్ను విభాగం 'ఎక్స్' వేదికగా తెలిపింది. ఆదాయపు పన్ను-2025 బిల్లును ఈ నెల 12న పార్లమెంటు ఆమోదించింది. సంక్లిష్టమైన పన్ను చట్టాలను సులభంగా అర్థం చేసుకునేందుకు సరళమైన భాషలో దీన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. అనవసర నిబంధనలనూ తొలగించింది. 1961 నాటి చట్టంలోని 819 సెక్షన్ల సంఖ్యను 536కు, 47 అధ్యాయాలను 23కు తగ్గించింది. పదాల సంఖ్యా 5.12 లక్షల నుంచి 2.6 లక్షలకు తగ్గింది. స్పష్టత పెంచేందుకు కొత్తగా 39 పట్టికలు, 40 సూత్రాలూ ఇందులో ఉన్నాయి.

# సమతుల్య ఆహారపు ప్రాముఖ్యత-జీవనశైలిలో మార్పులు చేసుకోండి:సాయి వెల్నెస్ సెంటర్ ఆయులూరి చిన్న బస్విరెడ్డి



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు కొత్తగూడెం విద్యానగర్ కాలనీకి చెందిన సాయి వెల్నెస్ సెంటర్ ఆయులూరి చిన్న బస్విరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయడం,సమతుల్య ఆహారపు ప్రాముఖ్యత పై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పించారు. బరువు తగ్గించడం,బరువు పెరగడం,చర్మ ఆరోగ్యం,పిల్లల పోషణ,కీళ్ల నొప్పుల నివారణ, మానసిక ఒత్తిడి తగ్గింపు వంటి అంశాలపై ప్రత్యేక సలహాలు అందించారు.ప్రత్యేకంగా ఫ్రీ బాడీ అనాలిసిస్ మరియు 3 రోజుల ట్రయల్ కూడా అందుబాటులో ఉన్నదని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమణి, ఆడువాలా రఘురామ్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అడక్వసి నిబంధనల వల్ల ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు భారీ నష్టం : టి.ఎస్.టి.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాణోత్ రాములు నాయక్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాది కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న ప్రమోషన్ రిజర్వేషన్ ప్రక్రియలో అడక్వసి నిబంధనల అమలు కారణంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని టి.ఎస్.టి.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాణోత్ రాములు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిమితి కాదు,రాష్ట్ర వ్యాప్త సమస్య ఇది.ఈ అన్యాయం కేవలం భద్రాది కొత్తగూడెం జిల్లాకే పరిమితం కాకుండా,ఉమ్మడి ఆదిలాబాద్,ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలన్నింటిలోనూ కొనసాగుతోందని ఆయన తెలిపారు. పోరాటమే పరిష్కారం. పోరాడకపోతే ఏ హోదాలో నియమించబడ్డామో అదే హోదాలోనే పదవీ విరమణ చేయాలి.రాబోవు రోజుల్లో జరిగే కొత్త నియామకాలలో కూడా అడక్వసి నిబంధనలు అమలు చేస్తామని అధికారులు చెబుతున్నారు.సంఘాలే ముందుకు రావాలి,నాయకులే పోరాడాలి,సభ్యత్వం, సాధారణ నిధి ఇచ్చామని భావించకుండా, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అని భాణోత్ రాములు నాయక్ పిలుపునిచ్చారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## ఎకరానికి రూ.10వేల పరిహారం ఇస్తాం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్





**అదిల్లా బాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 23**

దాహెగాంగత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన దహేగాం మండలంలోని గిరవెల్లి,కర్జి, హత్తిని,చిన్న తిమ్మాపూర్, ప్రాంతాలలో ఉప్పొంగి పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని మీకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారు అన్నారు. శుక్రవారం మండలంలోని నీట మునిగిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ గారుమాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10వేలు ప్రభుత్వం నుంచి అందజేస్తామన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణారావు కూడా జిల్లా పర్యటనలో పరిహారం ఇస్తామని అన్నారు. అలాగే ప్రతి రైతు వద్దకు వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి నష్టం వాటిల్లిన వివరాలు సేకరిస్తారని తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా నష్టం వాటిల్లిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని మండల వ్యవసాయ అధికారి ని ఆదేశించారు. అలాగే నష్టపోయిన రైతులు అధికారులు నిర్ణీతమైన సమయాల్లో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. పంట నష్టపోయిన రైతుకు పరిహారం రాకుండా ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే యూరియా రైతులందరికీ అందుతుందని, కొంత సమయం పట్టినా సరిపడ యూరియా వచ్చేలా అధికారులతో మాట్లాడతానన్నారు. సమస్యలు ఉన్న రైతులు అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి, కన్ను మూత!

## సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, (83) సురవరం సుధాకర్ రెడ్డి, మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆయన మరణం బాధాకరం అన్నారు. సౌమ్యుడు, మృధుస్వ భావి, అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి,అని ఆయన అన్నారు. ఇక సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సంతాపం తెలిపారు. అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించింద న్నారు. తెలుగు వ్యక్తి సీపీఐ జాతీయ పార్టీ కార్యదర్శి గా పనిచేయడం జరిగిందని. జాతీయ పార్టీకి నాయ కత్వం వహించారని చెప్పారు. తెలుగు వ్యక్తి ఉన్నత స్థానానికి ఎదిగి గుర్తింపు పొందారని%ూ% సౌమ్యుడిగా.. అందరితో కలిసి మెలిసి ఉండేవారని.. గొప్ప మేధావిగా అభివర్ణించారు. వారి మరణం తెలుగు ప్రజలకు తీరనిలోటు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పనిచేసిన వ్యక్తి అని.. సమాజం కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసిన వ్యక్తి అని తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కమ్యూనిస్టు దిగ్గజం, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్రెడ్డి (83) హైదరాబాద్ గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది లు ఏర్పడడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. ఆయన మరణవార్త తెలియగానే పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

# తెలంగాణ రాష్టం విద్యా వ్యవస్థ లో ట్రైబల్స్ కేటగిరీ అగ్రస్థానంలో లో నిలిచే విధంగా ముందుకు సాగుతుం ది అన్న మంత్రి సీతక్క






**హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 23**

మంత్రి సీతక్క.ఆకస్మిక తనిఖీ ల్లో భాగంగా హన్మకొండ బాల సముద్రంలో ని ట్రైబల్స్ వెల్ఫేర్ స్టడి సెంటర్ ను సందర్శించారు.విద్యార్థులకు నాణ్యమైనా విద్యతో పాటు,ఆహారం అందుతుందా అని ఆరా తీసారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడం సంతోషకరమైన విషయం అని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న విద్యను మంచిగా అభ్యసిస్తే ట్రైబల్ జీవితాల్లో వెలుగు నింపవచ్చు అని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వార్2 వివాదంపై స్పందించాలను కోవడం లేదు నారా రోహిత్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 23**

ఆ ఆడియోను ఇప్పటి వరకు తను వినలేదన్న రోహిత్ ఎన్టీఆర్తో సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఆలోచిస్తున్నానని వెల్లడి మంచి కథ దొరికితే తప్పకుండా కలిసి పని చేస్తానని వ్యాఖ్య సుందరకాండ మూవీని చంద్రబాబు, లోకేశ్కు ప్రత్యేకంగా చూపిస్తానన్న రోహిత్ యంగ్ హీరో నారా రోహిత్ ప్రస్తుతం తన లేటెస్ట్ మూవీ 'సుందరకాండ' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. అయితే ఈ నేపథ్యంలో ఆయనపై ఓ కాంట్రవర్సీ ఊపందుకుంది. 'వార్ - 2' మూవీని చూడొద్దని నారా రోహిత్ అన్నారంటూ కొన్ని ఆడియో క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ అంశంపై రోహిత్ స్పందిస్తూ.. 'వార్-2 విషయంలో వినిపిస్తున్న ఆడియో నా దృష్టికి వచ్చింది. కానీ నేను ఆ ఆడియో ఇప్పటి వరకు వినలేదు. అందులో ఏముందో కూడా తెలియదు. అందుకే దానిపై స్పందించాలని అనుకోవడం లేదు' అంటూ క్లారిటీ ఇచ్చారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ గురించి మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్తో సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఆలోచిస్తున్నా. మంచి కథ దొరికితే తప్పకుండా కలిసి పనిచేస్తాను' అన్నారు. ఇక రాజకీయాల్లో ప్రవేశించడంపై కూడా నారా రోహిత్ ఈ సందర్భంగా స్పందించారు. 'రాజకీయాల్లోకి తప్పకుండా వస్తా. కానీ ఎప్పుడు అనేది ఇంకా నిర్ణయించుకోలేదు. సరైన సమయానికి పూర్తి క్లారిటీ ఇస్తా' అని పేర్కొన్నారు. ఆగస్టు 27న విడుదలవుతున్న 'సుందరకాండ' మూవీ గురించి మాట్లాడుతూ.. 'కుటుంబ సమేతంగా చూడగలిగే చిత్రంగా దీనిని రూపొందించాం. లవ్, ఎమోషన్స్తో నిండిన ఈ మూవీ అందరికీ నచ్చుతుంది' అని విశ్వాసం వ్యక్తం చేశారు. తన సినిమాలను నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ తప్పకుండా చూస్తారనీ, ఈ చిత్రాన్ని కూడా వారికి ప్రత్యేకంగా చూపిస్తానని రోహిత్ వెల్లడించారు.


# నేడు.పడమటి ఆంజన్న కోనేరు సుందరీకరణ పనులకు అంకురార్పణ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయ కోనేరు సుందరీకరణ పనులకు తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం 9.30 గంటలకు అంకురార్పణ చేయనున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పడమటి ఆంజనేయ స్వామి ఆలయ కోనేరు శిథిలావస్థకు చేరుకొని, పూర్తిగా వినియోగ రహితంగా మారడంతో... ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే స్థానికుడు, ఆంజనేయ స్వామి పరమ భక్తుడు అయిన డాక్టర్ వాకిటి శ్రీహరి కోనేరును తిరిగి పూర్వ వైభవ స్థితికి తీసుకొస్తానని ఇచ్చిన మాటకు అనుగుణంగా..ఆదివారం రోజు ఆలయ కోనేరు పనులకు రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు వచ్చి ప్రారంభించడంతో..మంత్రి వాకిట శ్రీహరి చేతులమీదుగా పూజా కార్యక్రమాలు చేపట్టి, కోనేరు సుందరీ కరణ పనులను మొదలుపెట్టడం జరుగుతుందని, ఈ సందర్భంగా భక్తులు పుర ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరుతున్నామూ


# రైతులకు ప్రభుత్వాం యూరియా సరఫరా చేయాలి.

## రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు హరిగోశపడుతూ యూరియా కోసం ప్రతినిత్యం పిఎసిఎస్ కేంద్రాలలో ఉదయం నాలుగు గంటల నుంచి లైన్ లో ఉంటే కూడా రైతులకు యూరియా ఎందుకు అందడం లేదో ప్రభుత్వం ఎందుకు సరఫరా చేయడం లేదో బీజేపీ కాంగ్రెస్ పభుత్వలే చెప్పాలి దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా విషయంలో ఎందుకు ఈ దొంగ నాటకాలు ఆడుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ధర్నాలు చేస్తున్నావారు బి ఆర్ ఎస్ నాయకులు అని మాట్లాడుతున్నారు ఆయన మాట్లాడే మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రతి కుటుంబంలో రైతులు ఉన్నారు ప్రతి కుటుంబంలో నాయకులు ఉన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఎందుకు యూరియా కొరత రాలేదు ఒక్కసారి అప్పటి క్యాబినెట్ లో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకోవాలని లేదా తెలుసుకోవాలని సూచించారు ఉమ్మడి పాలమూరు జిల్లాకు 86 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే దానికి ప్రభుత్వం మాత్రం 60 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారు దాదాపుగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాల సాగు చేస్తున్నారు అలాంటప్పుడు ప్రతి రైతు కూడా యూరియా కోసం పడని తిప్పలేదు కాబట్టి తక్షణమే ఉమ్మడి జిల్లా మంత్రులు మరియు బిజెపి పార్లమెంటు సభ్యులు యూరియాను ఉమ్మడి పాలమూరు జిల్లాకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్ర సముద్రం రామలింగం మాజీ సర్పంచ్ నర్సింహులు భీమ్ రెడ్డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న కిలాడీ లేడీ నిండిగుంట అరుణ బాధితులు.



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 23**

ఇళ్లపట్టాలు ఇప్పిస్తామంటూ డబ్బు వసూలు చేశారని గిరిజనుల ఆరోపణ. అరుణపై కోవూరు పీఎస్‌లో ఫిర్యాదు చేసిన 17 మంది గిరిజనులు. అరుణను కస్టడీకి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ వేసిన పోలీసులు. కస్టడీకి తీసుకుని ప్రశ్నిస్తే అనేక విషయాలు బయటకు వస్తాయన్న బాధితులు.

# భీమా చేయండి ధీమాగా ఉండండి, జీవిత బీమా పాలసీ కుటుంబానికి వరం: డివిజనల్ మేనేజర్ వెంకట చారి


## గుండె పోటుతో మరణించిన కుటుంబానికి చెక్కు అందజేత



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఇల్లందు మండలానికి చెందిన వర్సా శశికాంత్ గుండెపోటు వల్ల మరణించడంతో ఆయన సతీమణి వర్సా భద్రమ్మ కు కొత్తగూడెం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు 28,22176 లక్షల రూపాయలు చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ వెంకట చారి,బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవిత బీమా ఓ కుటుంబానికి ధీమగా ఉంటుంది.మానవ జీవితం సాంకేతిక యుగంలో బిజీగా ఉండి.. మానసిక ఒత్తిడి, రవాణా ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ భీమా పాలసీ చేసుకోవడం వల్ల కుటుంబానికి భద్రత ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ వేణుగోపాల్,ఉమా శంకర్, రాజశేఖర్ ఏజెంట్లు,వినోద్ కుమార్,రామ్ రాజు,వీరయ్య, రగన్ బాబు,బ్రాంచ్ ఎంప్లాయిస్ నరేష్,శ్రీను, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఎంత ముఖ్యమైనది గుర్తు చేసి ప్రతి ఒక్కరికి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు

# టెక్నాలజీ ప్రపంచాన్ని శాశించనున్న ప్రెగ్నెన్సీ రోబో!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

టెక్నాలజీ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ రోజుల్లో చైనా మరో అద్భుతమైన ఆవిష్కరణకు తెరతీసింది. కృత్రిమ గర్భాశయంతో కూడిన హ్యూమనాయిడ్ ప్రెగ్నెన్సీ రోబోను 2026 నాటికి విడుదల చేయనున్నట్లు కైవా టెక్నాలజీ సంస్థ ప్రకటించి, ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచింది. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రెగ్నెన్సీ రోబో అంటే ఏమిటి?

ఈ ప్రెగ్నెన్సీ రోబో ఒక హ్యూమనాయిడ్ (మనిషిని పోలిన) రోబో, దీనిలో కృత్రిమ గర్భాశయాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ గర్భాశయం మనిషి గర్భాశయం మాదిరిగానే పనిచేస్తుంది. దీనిలో ఒక పిండాన్ని ప్రవేశపెట్టి, నవమాసాలు బిడ్డ ఎదిగేందుకు అవసరమైన పోషకాలను, వాతావరణాన్ని అందిస్తుంది. ఇది గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు మొత్తం ప్రక్రియను స్వయంచాలకంగా నిర్వహిస్తుంది.

ఎందుకు ఈ టెక్నాలజీ?

ఈ టెక్నాలజీ ముఖ్యంగా సంతానలేమితో బాధపడుతున్న జంటలకు ఒక కొత్త ఆశను అందిస్తుంది. సాంప్రదాయ పద్ధతుల్లో సరోగసి (అద్దె గర్భం) చాలా ఖర్చుతో కూడుకున్నది మరియు కొన్ని దేశాల్లో చట్టపరమైన ఇబ్బందులు ఉంటాయి. ఈ రోబోతో ఆ సమస్యలు ఉండవు. కైవా టెక్నాలజీ ఈ రోబో ధరను సుమారు 1 లక్ష యువాన్లు (సుమారు రూ. 12 లక్షలు) ఉంటుంది

# విజయనగరం జిల్లాలో నవ దంపతుల అనుమానాస్పద మృతి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

కొత్తవలస మండలం తమ్మన్నమెరక సమీపంలోని కాలనీలో ఘటన. మృతులు కొప్పల చిరంజీవి(30), గీతల వెంకటలక్ష్మి (28) గా గుర్తింపు. విశాఖ జిల్లా పెందుర్తి మండలంలో ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న భర్త. కొత్తవలసలో ఓ ప్రైవేట్ స్టోరులో పనిచేస్తున్న భార్య వెంకటలక్ష్మి ఫ్యానుకు ఉరేసుకున్న స్థితిలో భర్త, విగతజీవిగా నేలపై పడి ఉన్న భార్య. 8 నెలల క్రితం కొప్పల చిరంజీవి, గీతల వెంకటలక్ష్మి వివాహం.

# దేశంలోనే అత్యంత సంపన్న సీఎంగా చంద్రబాబు

**చంద్రబాబు కుటుంబ ఆస్తుల విలువ రూ. 931 కోట్లకు పైగా వెల్లడి**
**రెండో స్థానంలో అరుణాచల్ సీఎం పెమా ఖండూ**
**అత్యంత పేద ముఖ్యమంత్రిగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ**
**మమత ఆస్తులు కేవలం రూ. 15.38 లక్షలు మాత్రమే**
**ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్ నివేదికలో ఆసక్తికర విషయాలు**



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడిగా ఏపీ సీఎం చంద్రబాబు నిలిచారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈడబ్ల్యూ) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదికలో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 30 మంది ముఖ్యమంత్రుల ఆస్తులను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. నివేదిక ప్రకారం, చంద్రబాబు మొత్తం ఆస్తుల విలువ(సతీమణి భువనేశ్వరి ఆస్తులతో కలిపి) రూ. 931 కోట్లకు పైగా ఉంది. దీంతో ఆయన దేశంలోనే అత్యధిక ఆస్తులు కలిగిన సీఎంగా మొదటి స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ రూ. 332 కోట్లకు పైగా ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రూ. 51 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో ఒకవైపు అపర కుబేరులు ఉండగా, మరోవైపు అత్యంత సాధారణ ఆర్థిక స్థితి కలిగిన ముఖ్యమంత్రులూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేవలం రూ. 15.38 లక్షల ఆస్తులతో అందరికంటే చివరి స్థానంలో నిలిచారు. ఆమె తర్వాత ఒమర్ అబ్దుల్లా (రూ. 55 లక్షలు), కేరళ సీఎం పినరయి విజయన్ (రూ. 1.18 కోట్లు) అత్యల్ప ఆస్తులు కలిగిన సీఎంలుగా ఉన్నారు. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల సగటు ఆస్తి రూ. 54.42 కోట్లుగా ఉందని, వారందరి ఉమ్మడి ఆస్తుల విలువ రూ. 1,632 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. వీరిలో ఇద్దరు ముఖ్యమంత్రులు బిలియనీర్ల జాబితాను దాటినట్లు తెలిపింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు తమ నామినేషన్లతో పాటు సమర్పించే అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసినట్లు ఏడీఆర్ స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్ రాష్ట్రాన్ని ఈ విశ్లేషణ నుంచి మినహాయించారు.

# జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ ముందస్తు సమాచారం లేకుండా డిప్యూటేషన్ లేదా (అధర్ డ్యూటీ) లో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే వారి అసలు గ్రామ/వార్డు సచివాలయాలకు తిరిగి పంపాలి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ శాఖ తాజాగా ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. సచివాలయ సిబ్బందిని ప్రమోషన్లు ఇవ్వడం, ఇతర శాఖలకు డిప్యూటేషన్లు లేదా ఆధార్ డ్యూటీ కేటాయించడం వంటి అంశాల్లో ఇకపై తప్పనిసరిగా జి ఎస్ డబ్ల్యూ ఎస్.శాఖకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. డైరెక్టర్ శ్రీ ఎం.శివ ప్రసాద్, ఐ.ఎ.ఫ్.ఎస్ జారీ చేసిన లేఖలో, అనుమతి లేకుండా డిప్యూటేషన్ లేదా ఓ డిలో ఉన్న సిబ్బందిని వెంటనే వారి అసలు సచివాలయాలకు తిరిగి పంపాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా శాఖాధిపతులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు హెచ్ ఆర్ ఎం ఎస్. పోర్టల్‌లో డిజిటల్ వర్క్‌ఫ్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రమోషన్‌లు, డిప్యూటేషన్‌లు, ఓ.డి.లు వంటి ప్రతీ అభ్యర్థన జి ఎస్ డబ్ల్యూ ఎస్ డబ్బులు ఒక 500 శాఖ అనుమతి పొందిన తర్వాతే అమలు చేయబడుతుంది. ప్రభుత్వం స్పష్టంగా తెలియజేసింది జి ఎస్ డబ్ల్యూ ఎస్ . శాఖ అనుమతి లేకుండా ఎటువంటి మార్పులు జరగరాదు. ఇది సిబ్బంది నియామకాలు, బదిలీలు, ప్రమోషన్‌లలో పారదర్శకతను కాపాడడమే లక్ష్యంగా జారీ చేసిన ఆదేశమని తెలిపారు.

# వామ్మో.. ఇంత డబ్బే! దొంగ నోట్లు కాదు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో దొరికిన 12 కోట్ల ఒరిజినల్ క్యాష్




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 23 ఈ ఫొటో చూడగానే అమ్మో.. అమ్మో.. ఇదంతా ఒరిజినల్ క్యాషేనా.. అని ఆశ్చర్యపోతున్నారా..? అస్సలు ఎలాంటి డౌటనుమానం మీకు అక్కర్లేదు. ఇదంతా ఒరిజినల్ కరెన్సీనే. 5 వందల రూపాయల నోట్ల కట్టలే. ఐదు కాదు.. పది కాదు.. ఏకంగా 12 కోట్ల ఇండియన్ కరెన్సీ ఇది. కర్ణాటకలో ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యేకు సంబంధించిన 30 చోట్ల ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ చేసిన తనిఖీల్లో కోట్ల కొద్దీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఇల్లీగల్ ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగ్ కేసులో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను ఈడీ అరెస్ట్ చేసింది. సిక్కింలోని గ్యాంగ్ టక్?లో ఎమ్మెల్యే దొరికిపోయాడు. ఈ ఎమ్మెల్యే, ఆయన సన్నిహితుల ఇళ్లలో తనిఖీలు చేసిన ఈడీ అధికారులు 12 కోట్ల డబ్బు, 6 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, 10 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు లగ్జరీ కార్లను సీజ్ చేశారు. ఈ 12 కోట్ల డబ్బులో ఒక కోటి వరకూ ఫారెన్ కరెన్సీ కూడా ఉండటంతో అధికారులు విస్తుపోయారు. ఈ కేసులో 17 బ్యాంకు అకౌంట్లను, రెండు బ్యాంకు లాకర్లను కూడా ఈడీ ఫ్రీజ్ చేసింది. ఎమ్మెల్యే వీరేంద్ర సోదరుడు కేసీ నాగరాజ్, అతని కొడుకు ఎన్ రాజ్ పేరిట ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్?ను కూడా ఈడీ అధికారులు సీజ్ చేశారు. కేసీ తిప్పేస్వామి, పృథ్వీ ఎన్ రాజ్ దుబాయ్ నుంచి ఈ ఆన్ లైన్ గేమింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ఈడీ గుర్తించింది. ఎమ్మెల్యే ఈ కేసులో నేరుగా ఇన్వాల్వ్ అయినట్లు ఈడీ విచారణలో వెల్లడైంది. ఎమ్మెల్యే వీరేంద్రను అరెస్ట్ చేసి ప్రొసీడింగ్స్ ప్రకారం.. తొలుత గ్యాంగ్ టక్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. ఒక్క బెట్టింగ్ వ్యవహారమే కాదు గోవాలో సదరు ఎమ్మెల్యేకు ఐదు క్యాసినోలు కూడా ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కింగ్ 567, రాజా 567, పప్పీస్ 003, రత్న గేమింగ్ పేర్లతో ఆన్ లైన్ బెట్టింగ్ సైట్స్ ను ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నడిపిస్తున్నట్లు ఈడీ తనిఖీల్లో వెల్లడైంది. దుబాయ్ లో తన సోదరుడు కేసీ తిప్పేస్వామి ఎమ్మెల్యేకు చెందిన డైమండ్ సాఫ్టెక్, టిఆర్ఎస్ టెక్నాలజీస్, ప్రైమ్ 9టెక్నాలజీస్ చూసుకుంటున్నాడు. ఈ మూడూ కూడా గేమింగ్ బిజినెస్?కు చెందిన కాల్ సెంటర్లుగా దర్యాప్తులో తేలింది....

# ఉండవల్లి : సాయంత్రం 5.30 గలకు కీలక నేతలతో సీఎం చంద్రబాబు భేటీ.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఆగస్టు 23 హాజరుకానున్న మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు. అసెంబ్లీ, పార్లమెంటరీ కమిటీల నియామకాలతో పాటు రాష్ట్ర కమిటీ ఏర్పాటుపై చర్చ. స్త్రీశక్తి పథకం విజయవంతంపై జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న సమావేశాలపైనా చర్చ. సెప్టెంబర్ 3న అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ పేరుతో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభపై కూడా చర్చ. ఎమ్మెల్యేలపై వరుస వివాదాలకు సంబంధించి ప్రత్యేకంగా చర్చించనున్న సీఎం చంద్రబాబు.



# శ్రీవాణి టిక్కెట్లను పూర్తిగా ఆన్లైన్లో జారీ చేసే యోచనలో టీటీడీ



**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్ట్ 23**

తిరుమలశ్రీవాణి టిక్కెట్లను పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీ చేసే యోచనలో టీటీడీ.. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో 500 టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో 1000 టిక్కెట్లు జారీ.. ఆన్‌లైన్‌లో మూడు నెలలు ముందుగా జారీ చేస్తున్న టీటీడీ.. ఆఫ్‌లైన్‌లో ఏ రోజుకు ఆ రోజే జారీ చేస్తున్న టీటీడీ.. ఆఫ్‌లైన్ టిక్కెట్లకు డిమాండ్ ఉండటంతో గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్న భక్తులు.. ఆఫ్‌లైన్ కోటాను కూడా ఏ రోజుకు ఆ రోజే ఆన్‌లైన్‌లో జారీ చేసే యోచనలో టీటీడీ..

# కరాటే కళ్యాణి పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 23**

కాకినాడ జిల్లా, పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. సీఎంతో పాటు ర్యాలీలో ప్రజాప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అక్కడి మ్యాజిక్ డ్రెయిన్లను సీఎం పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీటి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణ భారం కూడా తగ్గుతుందని కార్మికుల వివరించారు.

# ధర్మస్థల వ్యవహారం. ముసుగు వ్యక్తి అరెస్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 2**

ధర్మస్థలలో హత్యలు జరిగాయంటూ జాతీయ స్థాయిలో చర్చకు దారితీసిన ముసుగు వ్యక్తి భీమాను ప్రత్యేక దర్యాప్తు దళం అరెస్టు చేసింది. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. మరి కొద్దిసేపట్లో బెల్తంగడి మేజిస్ట్రేట్ ఎదుట అతడిని హాజరు పరచనున్నారు. ధర్మస్థల పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని నమ్మబలికిన భీమా.. చివరికి వాటి ఆనవాళ్లు చూపకపోవడంతో సిట్ అధికారులు ఆగ్రహించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని తెలిపారు.

# మహిళలకు డబుల్ బొనంజా.. పండక్కి ఒకటి కాదు రెండు చీరలు!

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. రాబోతున్న పండుగలను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందర్భంగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోంది. ప్రభుత్వం తరపున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.

**బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ**


గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసింది. రేవంత్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా రెండు చీరలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది.

**సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ**

ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోంది. సిరిసిల్లలోని నే ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం వీరికి ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుంది.

**ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి**

తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 30 లక్షల చీరలను ఉత్పత్తి చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు.




**ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 23 గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన క్రమంలో, ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తున్నారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి ఎనిమిది వందల రూపాయలు గా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే ఈ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని చెబుతున్నారు.

# ప్రజా సమస్యలపై తాసిల్దార్ కు మెమోరాండం అందజేసిన బిజెపి నాయకులు ఏటూరునాగారం

**ఏటూరునాగారం నివాస్ న్యూస్ ఆగస్టు 23**




శనివారంరోజు ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఎమ్మార్వో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల అబద్ధాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చగా పోగా కనీసం మండలం లో ఉన్నటు వంటి సమస్యలు 1 దొడ్ల కొండాయి వంతెన నిర్మాణం 2 చల్పాక ఎల్బెట్టిపల్లి వంతెన నిర్మాణ0 చేయాలి 3 ఏటూరు నాగారం కరకట్ట మరమ్మతులు చేయాలి 4 హిందువులను మతమార్పిడి చేస్తున్నారు మతం మారిన వారికి క్రిస్టియన్ గా సర్టిఫికెట్ లు ఇవ్వండి 5 భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసి కొట్టుకుపోయిన వరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ భూక్య జవహర్ జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణకరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్ జిల్లా నాయకులు జాడి వెంకట్ నగరపు రమేష్ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్ మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇక మహాలక్ష్మి జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్ సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య మండల కార్యదర్శి ఈర్స వడ్ల జగన్ బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ పడిదల సురేందర్ వల్స రంజిత్ వల్స రాజేష్ పాల్గొన్నారు

# హైదరాబాద్: "నిందితుడిని చంపేయాలి" ...సహస్ర తల్లి రేణుక కన్నీటి పర్యంతం




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్ట్ 23 నగరాన్ని కుదిపేసిన సహస్ర హత్య కేసు విషయంలో మృతురాలి తల్లి రేణుక ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తెను అత్యంత పాషవికంగా హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, చట్టం ద్వారా కాకపోతే తామే న్యాయం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

రేణుక ఆవేదన

"నా కూతుర్ని హత్య చేసినట్లు ఆ అబ్బాయిని కూడా హత్య చేయాలి" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

ఈ ఘటన తరువాత తన కుటుంబంపై కూడా ఎన్నో ఆరోపణలు వచ్చాయని,

"నా మీదా, నా భర్త మీదా మా కూతుర్ని మేమే చంపుకున్నామని విమర్శలు చేశారు" అంటూ వేదన వ్యక్తం చేశారు. తాను అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని కోల్పోవడం తల్లిదండ్రుల జీవితంలోనే అతిపెద్ద దుఃఖమని అన్నారు.

సహస్ర తమ్ముడి ప్రతిస్పందన

రేణుక మాట్లాడుతూ...

"నా కొడుకులో ఆలోచన తీరు పూర్తిగా మారిపోయింది. అక్కను చంపిన వాడిని నేనే చంపుతాను అని మాట్లాడుతున్నాడు. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా?" అంటూ ప్రశ్నించారు.

నిందితుడి కుటుంబంపై ప్రశ్నలు

మొబైల్ తీసుకొచ్చినప్పుడే నిందితుడు తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే, ఈ రోజు తన కూతురు ప్రాణాలు నిలిచేవని రేణుక పేర్కొన్నారు. ఈ ఘటనలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని ఆమె ఆరోపించారు.

న్యాయం కావాలి

మాకు న్యాయం జరగాలి. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి" అని రేణుక డిమాండ్ చేశారు. నిందితుడికి కఠిన శిక్ష పడకపోతే, ఇది సమాజంలో మరిన్ని అమానుష ఘటనలకు దారి తీస్తుందని ఆమె హెచ్చరించారు.

ప్రధానాంశాలు:

సహస్ర తల్లి రేణుక ఆవేదన

"నా కూతుర్ని చంపిన నిందితుడిని కూడా చంపేయాలి" డిమాండ్"మా మీదే విమర్శలు చేశారు" –

కుటుంబంపై ఆరోపణలపై వేదన"అక్కను చంపిన వాడిని నేనే చంపుతాను" తమ్ముడి మాటలునిందితుడి తల్లిదండ్రుల పాత్రపై ప్రశ్నలు

"మాకు న్యాయం జరగాలి" – రేణుక పిలుపు....

# క్రికెట్ బ్యాట్ దొంగతనానికి వెళ్లి బాలిక హత్య?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన కూకట్ పల్లి, బాలిక హత్య కేసును శుక్రవారం సాయంత్రం పోలీసులు చేదించారు. బాలిక సహస్ర ఇంటి సమీపంలో ఉన్న బాలుడే ఆమెను హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించారు. కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేశాడు. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించారు.సీపీ అవినాష్,మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలు డు.. సహస్ర అరుపులు ఎవ రైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణారహితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు.ఆ తర్వాత నేరం కప్పిపుచ్చుకోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు. అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి, లేఖ దొరికిందని తెలిపారు. అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.

# ఫేక్ వీడియోల ద్వారా ప్రభుత్వంపై దృష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

పూర్తిగా పెన్షన్ రాని వ్యక్తి పెన్షన్ వచ్చి రద్దు అయినట్టు ఫేక్ వీడియోతో దృప్రచారం ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే వారిపై చట్టపర్య చర్యలు తప్పవ్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**బుక్కపట్నం నివాస్ న్యూస్ ఆగస్టు23**

కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అలజడి సృష్టించే వారిపై పోలీస్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు. ఫేక్ వీడియోలు ద్వారా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి వారిని అయోమయానికి గురి చేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టేలా ఫేక్ ప్రచారం చేసే వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారం పోలీస్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారుడు పలవాయి గారి రమేష్ సన్నాఫ్ రామప్ప అనే యువకుడు ఇలాంటి పెన్షన్కు అర్హుడు కానప్పటికీ తనకు వికలాంగుని పెన్షన్ రద్దు అయినట్టు ఫేక్ వీడియోస్ సృష్టించి వైసిపి సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పైన రమేష్ అనే వ్యక్తి దుష్ప్రచారం చేశారు. ఇతనికి రెండు చేతులు రెండు కాళ్లు సక్రమంగా పనిచేస్తున్నాయని అయినప్పటికీ చేతులు లేనట్టు నటించి దివ్యాంగుడైన నా పెన్షన్ ను కూటమి ప్రభుత్వం రద్దుచేసిందని ఫేక్ వీడియో ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేయడం పై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఇతనిపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నర్సింపల్లి కి చెందిన వైసీపీ మధుదారుడైన రమేష్ గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పై తీవ్ర ఆరోపణలు చేసి సోషల్ మీడియా ద్వారా ఫేక్ వీడియోలు వైరల్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 64 లక్షల కుటుంబాలకు ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం లోపు సుమారున్న రూ.34వేల కోట్లు అర్హులైన పేదలకు పెన్షన్ మంజూరు చేస్తూ దేశంలోని అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ బాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జరిగిన కూటమి నాయకులపైన ఉద్దేశపూర్వకంగా ఫేక్ వీడియోలు ద్వారా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు.

# "సేవే అతి పవిత్రమైన భక్తి మార్గం

## భక్తుల సేవల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మాడిశెట్టి రవి త్రయని"

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి ఆగస్టు 22:**

శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి కెవివిపిఎన్ఎస్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మాడిశెట్టి రవి త్రయని పుట్టినరోజు సందర్భంగా వేలాది భక్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె చేసిన సేవలను ప్రశంసించారు.

పిన్న వయసులోనే "పరమన్నదానం" అనే పవిత్రమైన సేవను జీవిత తత్వంగా స్వీకరించి, దేవాలయానికి వచ్చే ప్రతి భక్తుని ఆకలి తీర్చడం ఆమె ధ్యేయంగా కొనసాగిస్తున్నారు.

వేమన వాక్యాలు – "పలుకుబడి లేని పేదవానికి పాలవడె యెంత పుణ్యం,

అడుగుబడి లేని ఆకలివానికి అన్నమడె అంత పుణ్యం"

అనే మాటలకు ప్రతిరూపంగా, రవి త్రయని చేస్తున్న సేవలు నిలుస్తున్నాయి.

ప్రతిరోజూ భక్తులకు నిస్వార్థంగా అన్నం పెట్టి, "అన్నమంటే పరమాన్నమనే" శ్రీశ్రీ భావాన్ని సజీవం చేస్తూ, ఆమె పరమేశ్వరుడి సేవలో తపనగా నిలుస్తున్నారు. ఆరాధన ఆలయంలో మాత్రమే కాకుండా, అన్నదానం ద్వారానే పరమేశ్వరుని పూజించవచ్చు అన్న సత్యాన్ని ఆమె తన సేవలతో చూపిస్తున్నారు.

భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ –"చిన్న వయసులోనే ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు చేపట్టడం, భక్తి, కరుణ, దయ కలిసిన అరుదైన ఉదాహరణ" అని అభినందిస్తున్నారు.

వారందరూ ఒకే స్వరంతో – ఆమెకు నిండునూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి జిల్లాకు విస్తరించాలని కోరుకుంటున్నారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

ఈ పవిత్ర సందర్భంలో భక్తులు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ –"నీ జీవితం ఒక యజ్ఞం కావాలి, నీ దారిలో నడిచే ప్రతి ఒక్కరికీ వెలుగు నింపాలి, నీ సేవా తత్వం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలి" అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు అందించారు.



## మకరవిళక్కు సీజన్లో శబరిమల వద్ద పనిచేస్తున్న అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు మరియు ఇలాంటి సంస్థలలో కనీసం వారానికి ఒకసారి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు ( టిడిపి) విజిలెన్స్ విభాగాన్ని కేరళ హైకోర్టు ఆదేశించింది.

**కేరళ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 23**

శబరిమల, ఎరుమేలి యాత్రికులకు అందించే ఆహారం, పానీయాలు పరిశుభ్రంగా, హానికరమైన పదార్థాలు లేకుండా, సురక్షితమైన నీటితో తయారు చేయాలని కోరుతూ అఖిల భారతీయ అయ్యప్ప సేవా సంఘం దాఖలు చేసిన పిటిషన్ను విచారిస్తూ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉచితంగా ఇచ్చినప్పటికీ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎరుమేలిలోని కొన్ని ఆహార దుకాణాలు అపరిశుభ్రమైన మరియు అనారోగ్యకరమైన పరిస్థితులలో భోజనం తయారు చేస్తున్నాయని, పండుగ సీజన్లో నియమించబడిన అధికారులు వాటిని పట్టించుకోలేదని వస్తున్న ఆరోపణలను జస్టిస్లు రాజా విజయరాఘవన్ మరియు కెవి జయకుమార్లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లక్షలాది మంది భక్తులకు ఆహార భద్రతను నిర్ధారించడంలో ఇటువంటి లోపాలు కనిపించడం పట్ల కోర్టు "దిగ్భ్రాంతికి మరియు నిరాశకు" లోనవుతుందని పేర్కొంది. ప్రతి తీర్థయాత్ర సీజన్ ప్రారంభానికి ముందు, రాష్ట్ర ప్రభుత్వం శబరిమలలో సురక్షితమైన తాగునీరు మరియు పరిశుభ్రమైన ఆహారం లభ్యతను నిర్ధారించడానికి అన్ని ఏజెన్సీలు మరియు



విభాగాల సమావేశాలను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. శబరిమల స్పెషల్ కమిషనర్ విజిలెన్స్ నివేదికలను సమీక్షించడం మరియు అవసరమైతే కోర్టుకు తెలియజేయడం కూడా బాధ్యత. అదనంగా, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006ను ఖచ్చితంగా పాటించాలని ఆహా కమిషనరు సూచించబడింది. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని టీడీబీని హైకోర్టు ఆదేశించింది.

## ఏపీలో రైతులకు గుడ్ న్యూస్.. ఒకేసారి ఖాతాల్లో రూ.18 వేలు!

అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 23 పీఎం కిసాన్ పై కేంద్రం మరో అప్డేట్ ఇచ్చింది. 12వ విడత నుంచి ఖాతాల్లో డబ్బులు జమకాని రైతులకు మరో అవకాశం కల్పించింది. రైతులు ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ, ఇతర ఫార్మాలిటీలను పూర్తి చేస్తే 12వ విడత నుంచి 20వ విడత వరకు రూ.18 వేలు పొందవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన వెంటనే, ఆగిపోయిన అన్ని వాయిదాలను ఒకేసారి విడుదల చేస్తామని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి రామ్ నాథ్ ఠాకూర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.





## 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ను సొంతం చేసుకుంది. ఇన్స్టాగ్రామ్లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్లో సింపుల్ మేకోవర్తో, లూజ్ హెయిర్ స్టైల్తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

## సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ


సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్లైట్కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

## నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్మెంట్ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్మెంట్ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



నివాస్ న్యూస్



ఈశాన్యామహేశ్వరి